విషయము నంబరు 21

ర.క.నం.942/87, వాచ-2,

విషయము:- లేఔటు - సర్వే నం.6 పులగలి పాలెం - వెందుర్తి పంచాయితీలో శ్రీ షేక్ మస్తాన్ సాహెబ్, శ్రీ ఎమ్.అప్పలనాయుడు మరియు తదితరులు పెట్టిన లేఔటు ఆమోదము గురించి.

------

సర్పంచ్, గ్రామపంచాయితీ, పులగాలిపాలెం వారి కార్యాలయము లేఖ తే 3-4-87దీ ద్వారా శ్రీ షేక్ మస్తాన్, శ్రీ ఎమ్.అప్పలనాయుడు మరియు తదితరులు పులగాలిపాలెం గ్రామములో సర్వే నంబరు 6లో గల 16 ఎకరముల విస్తీర్ణముగల భూమికి లేఔటు ఆమోదముకొరకు పెట్టిన ప్లానును నగరాభివృద్ధి సంస్థ ఆమోదమునకు పంపియున్నారు.

ఈ ప్లానులను క్షుణ్ణముగా పరిశీలించడ మైనది ఈ ప్రతిపాదించిన లేఔటు మాస్టరు ప్లానుపరిధిలో లేదు. మాస్టరుప్లాను నమూనా ప్రకారము ఈ స్థలము నివాస యోగ్య స్థల వినియోగము క్రిందకు వచ్చినది. వెందుర్తి నాలుగు రోడ్ల జంక్షను నుండి వెందుర్తి-ఆనందపురం రోడ్డు వైపుగా 1 1/2 కి మీ. దూరములో ఈ స్థలము ఉన్నది.

ఈ స్థలము వెందుర్తి-సొంటాము రోడ్డునకు ఆనుకొని ఉన్నది. ఈ రోడ్డును రీజనల్ మాస్టరు ప్లాను వి.ఎమ్.ఆర్.లో 200 అడుగుల వెడల్పు రోడ్డుగా ప్రతిపాదించడ మైనది. ఈ స్థలమునకు (200 ఎకరములు) మాస్టరు ప్లాను నమూనాలో చూపించిన విధముగా విశాల మైన రోడ్ల నమూనా మరియు ప్రజా సౌకర్యములను దృష్టిలో వుంచుకొని, సూచించు సెక్టరల్ ప్లాను తయారు చేయడ మైనది. ఈ సెక్టారుపథంలో 12 ఎకరముల స్థలమును హైస్కూలు, డిస్పెన్సరీ, పిల్లల పార్కులకు మరియు దుకాణముల కొరకు చూపించడ మైనది. 70,000 - 80,000 జనాభాకు సరిపడునట్లుగా, పట్టణములో ఉన్న సర్వీంగు సెంటర్లు మాదిరి ఈ సెక్టరులో 40 ఎకరముల భూమిని కేటాయించి చూపించడ మైనది.

ఈ ప్రతిపాదిత లేఔటును సర్వే నం.6, పులగాలిపాలెంలో ఉన్న 16 ఎకరములకు తయారు చేయడ మైనది. ఈ లేఔటు యొక్క విశిష్టతలు ఈ క్రింద ఇయ్యబడినవి.

| | | |
|---|---|---|
| లేఔటు యొక్క విస్తీర్ణము | ఎ. 16.00 సెంట్లు | |
| ప్లాట్లకొరకు కేటాయించబడిన స్థలము | ఎ.9.46 | 59.13 శాతము |
| రహదారుల కొరకు కేటాయించబడిన స్థలము | 4.98 | 31.12 " |
| ఖాళీ స్థలముల కొరకు కేటాయించబడిన స్థలం | 1.56 | 9.75 " |
| | 16.00 | 100.00 శాతము |

ప్రపోజ్ చేయబడిన ప్లాట్లు 161

ప్లాట్ల కొలతలు 40 ఇంటు 60<br>40 ఇంటు 65

ఈ విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందు ఆమోదముకొరకు ఉంచడ మైనది.

21

21. మార్గదర్శక సూత్రములు పరిధిలో యున్నయెడల లేఔట్‌ను ఆమోదించవలసినదిగా
ఉపాధ్యక్షుల వారిని నియామకము చేయుచూ తీర్మానించడమైనది.

[signature]

అధ్యక్షులు.